News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :70 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 25, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం

## తెలంగాణలో నేటి నుంచి రోడ్డెక్కనున్న బస్సులు!



- సమ్మె విరమించేందుకు కార్మిక సంఘాల అంగీకారం
- శనివారం ఉదయం నుంచి యథావిధిగా బస్సు సర్వీసులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన భేటీ
- అధికారికంగా వెలువడనున్న ప్రకటన

తెలంగాణలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెకు తెరపడనుంది. ప్రభుత్వంతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు జరిపిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. దీంతో సమ్మెను విరమిస్తున్నట్లు జేఏసీ నేతలు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ నుంచే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కనున్నాయి. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రుల బృందం ఆర్టీసీ జేఏసీ నేతలతో సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షన్లు, ఇతర ప్రధాన డిమాండ్లపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. జేఏసీ నేతలు ప్రస్తావించిన అంశాలపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ హామీతో జేఏసీ నేతలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సానుకూల పరిణామంతో ఆర్టీసీ సేవలు తిరిగి సాధారణ స్థితికి రావడానికి మార్గం సుగమమైంది. సమ్మె విరమణ వార్తతో ప్రయాణికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

### 2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు
### ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత
### కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2011లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. నాడు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో వీరికి ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం వారిపై నమోదైన కేసులను కొట్టివేసింది.

# శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. రేవంత్ సర్కార్ చేసిన హత్య: కేటీఆర్


- మృతి చెందిన శంకర్ గౌడ్
- పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు అనుమతించకపోవడం దుర్మార్గమన్న కేటీఆర్
- అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్



నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన 'హత్య' అని ఆయన అన్నారు. శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా కార్మిక నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
కుటుంబ పెద్దను కోల్పోయిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్యాయత్నం చేయడం తెలంగాణ చరిత్రలో ఒక 'చీకటి రోజు' అని, అయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, ప్రభుత్వ మెడలు వంచి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పార్టీపై మరోసారి విమర్శలు గుప్పించిన కవిత

### బీఆర్ఎస్ పార్టీ పేరుతో పాటు ఆత్మను కూడా మార్చుకుందని విమర్శ
### మూల సిద్ధాంతం నుంచి తప్పుకుంటే పార్టీ మనుగడ సాగించలేదన్న కవిత
### తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయన్న కవిత



తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం పాతిక సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ పుట్టిందని, కానీ గత కొన్నేళ్లుగా ఆ పార్టీ తన పేరుతో పాటు పనితీరును, పార్టీ ఆత్మను కూడా మార్చుకుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రేపు కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న నేపథ్యంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడారు. పేరు మార్పు మొదలు ప్రతి విషయంలో టీఆర్ఎస్ మారిందని, దీనితో ఆ పార్టీకి ప్రజలతో ఉన్న పేగుబంధం తెగిపోయిందని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా తన ప్రాథమిక ఉద్దేశం, మూల సిద్ధాంతం నుంచి పక్కకు తప్పుకుంటే ఆ పార్టీ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని అన్నారు. బీఆర్ఎస్ తన ప్రాథమిక ఉద్దేశం నుంచి పక్కకు తప్పుకోవడం వల్ల ఆ పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం మారినా తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నారు. వీటిని సాధించడమే తాను ప్రారంభించబోయే పార్టీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల కోసం పని చేసే స్వచ్ఛమైన ప్రాంతీయ పార్టీ అవసరం ఇప్పుడు తెలంగాణకు ఉందని అన్నారు.

## అది రాజకీయ ప్రతీకారమే.. కోర్టు తీర్పు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక



కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ తీర్పును ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా అభివర్ణించారు. తాజాగా సబిత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతో, అధికార అహంకారంతో అక్రమ కేసులు పెడుతోందని, హైకోర్టు తీర్పుతో న్యాయం ఎటువైపు ఉందో స్పష్టమైందని

- మిగతా 2లో...

## నేను బీజేపీలో చేరడం లేదు: మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి

### బీజేపీ కార్యాలయానికి వెళ్లిన ప్రీతిరెడ్డి
### బీజేపీ నేతలతో భేటీకి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టీకరణ
### విద్యావేత్తను కాబట్టి అన్ని పార్టీలతో కలుస్తానన్న ప్రీతిరెడ్డి



తాను బీజేపీలో చేరడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి వెల్లడించారు. ఈరోజు మధ్యాహ్నం ఆమె నాంపల్లిలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఆమె బీజేపీ కార్యాలయానికి వెళ్లడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఆమె పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారితో సమావేశమయ్యారు.
ఈ భేటీపై ఆమె మీడియాతో మాట్లాడుతూ, తమ భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టం చేశారు. తాను బీజేపీలో చేరడం లేదని స్పష్టం చేశారు. తాను విద్యావేత్తనని గుర్తుంచుకోవాలని అన్నారు. తాను అన్ని పార్టీలను కలుస్తానని అన్నారు. డిజిటల్ ఇండియా కోసం అన్ని పార్టీల నేతలను కలుస్తున్నట్లు ఆమె తెలిపారు. మల్లారెడ్డి యూనివర్సిటీలో ఏఐ క్యాంపస్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించినట్లు తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన శిక్షణ తరగతులు

**హైదరాబాద్** : శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల విద్యార్థులకు జిల్లా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సంక్షేమ వారోత్సవాలలో యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, వారిలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు.జిల్లాలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న మీరందరూ ఈ నైపుణ్య అవగాహన సదస్సులో 10వ తరగతి తర్వాత ఏది చదవాలి తొందరగా ఉపాధి కల్పించడానికి ఎలాంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలని పూర్తి సమాచారాలను ఇక్కడ మీకు అందించడం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో సిద్దిపేట, కుకునూరు పల్లి, దుబ్బాక లో ఐటిఐ లలో యువతకు ఉపాధి అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి కొత్త కోర్సులను తీసుకువచ్చింది కొత్తగా హుస్నాబాద్ లో సైతం ఐ టి ఐ సెంటర్ మంజూరు అయిందని వచ్చే అకడమిక్ ఇయర్ వరకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేరడం ద్వారా తక్కువ సమయంలో మంచి ఉపాధి పొందవచ్చని ఇందులో ఇంజనీరింగ్ వాళ్లకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలోను విద్యార్థులకు లభిస్తాయని సూచించారు.

10 వ తరగతి తర్వాత ఇంటర్ డిగ్రీ లాంటి కోర్సులు కాకుండా నైపుణ్య రంగంలో త్వరగా ఉపాధి కల్పించుకోవడం కోసం అనేక కోర్సులు ఉన్నాయని, ఉద్యోగ అవకాశాలు తోపాటు పై చదువులు చదువుకునేందుకు సైతం ఈ కార్యక్రమంలో క్లుప్తంగా తెలుసుకోవాలని సూచించారు.

టెక్నికల్ స్కిల్స్ నేర్చుకుని పట్టణాల్లో సైతం పలు కోర్సులు పూర్తిచేసి ఉపాధి పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, డిడబ్ల్యుఓ శారద, డిబిసిడిఓ సయ్యద్ రఫీ, డిఎస్సిడిఓ హమీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి విజయ్ భార్గవ్, ఇర్కోడ్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రామానుజ, అడిషనల్ డిఆర్డీఓ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## అది రాజకీయ ప్రతీకారమే.. కోర్టు తీర్పు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

ఆమె పేర్కొన్నారు. కేసీఆర్ తప్పు చేయలేదని ఈ తీర్పుతో రుజువైందని అన్నారు. రైతుల కోసమే కేసీఆర్ కాళేశ్వరం లాంటి మహా ప్రాజెక్టును నిర్మించారని, కానీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును బలహీనపరచాలని చూస్తోందని ఆరోపించారు. విపక్షాలపై చిల్లర కేసులు పెట్టడం మానుకుని, ప్రాజెక్టులో ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిచేసి రైతులకు నీరందించడంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు బీజేపీ నాయకుల ధర్నా

**వికారాబాద్** : వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై ధర్నా నిర్వహించారు. శంకర్ గౌడ్ మృతి ఆత్మహత్య కాదు, ప్రభుత్వ హత్య అని ఆరోపిస్తూ ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఆర్టీసీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

**హైదరాబాద్** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావు ముషీరాబాద్ ఆర్టీసీ డిపో ముందు నిరసన తెలిపారు. అయన మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయ సమ్మతమైంది.. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకండని అన్నారు. యావత్ సమాజం, అన్ని రాజకీయ పక్షాలు, ప్రజలు ఆర్టీసీ కార్మికులకు అండగా ఉన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలి. శంకర్ గౌడ్ ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య. అని అన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం. చాలా రాష్ట్రాల్లో ఇది జరిగింది. శంకర్ గౌడ్ ఆత్మబలిదానం తరువాత ప్రభుత్వంలో చలనం రావాలి. కార్మికులు తొందరపాటు చర్యలకు పాల్పడవద్దు. పోరాడి డిమాండ్లు సాధించుకుందాం. మీకు అండగా గతంలో ఉన్నాం. ఇప్పుడు ఉంటాం. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఒక్కటి కూడా నిరవేర్చలేదు. శంకర్ గౌడ్ మరణానికి ప్రభుత్వమే కారణం. చర్చలు జరగాలి. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం చేయాలి. ఉద్యోగులు చాలా ఆవేదనలో ఉన్నారు. పక్క రాష్ట్రంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకముందు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకలా ప్రవర్తిస్తే ఎలా అని ప్రశ్నించారు.

## పోలీసుల ముందే గంజాయి బ్యాచ్ హల్ చల్

**మేడ్చల్** : మేడిపల్లి పిఎస్ పరిధి బోడుప్పల్ కమాన్ వద్ద గంజాయి బ్యాచ్ హల్చల్ చేసింది. గురువారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు బోడుప్పల్ కమాన్ వద్ద నుండి వెళ్తున్నవారిని అడ్డుకొని బెదిరింపులకు పాల్పడుతూ గొడవలకు దిగుతున్నారు. పోలీసులు సమాచారం తెలిసి వచ్చినా గంజాయి బ్యాచ్ బయపడలేదు. వారికి నచ్చచెప్పేందుకు చూసిన పోలీసుల పైకి తిరుగుబాటు చేశారు. మేడిపల్లి పిఎస్ పరిధిలో అనేక ప్రాంతాలలో ఇలాంటి గంజాయి గ్యాంగ్ లు ఉన్నాయని, గంజాయి గ్యాంగ్ పోకిరీల ఆగడాలను కట్టడిచేయాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

## జీడిమెట్ల డిపో ముందు ధర్నా

**మేడ్చల్** : జీడిమెట్ల బస్ డిపో ముందు ఆర్.టిసి కార్మికులు తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద, బిఆర్ఎస్ నేతలతో కలిసి సంఘీభావం ప్రకటించి, ప్రభుత్వ మొండి వైఖరీ తో ఆత్మహత్య చేసుకున్న ఆర్టిసి డ్రైవర్ శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించి మౌనం పాటించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.టిసి డిమాండ్ లు న్యాయమైన డిమాండ్లు అన్నారు .. గత ప్రభుత్వ హయంలో బిఆర్ఎస్ పార్టీ సియం కేసిఆర్ ఆర్.టిసి ని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ గెజిట్ ను రీలీజ్ చేశారని, కానీ ఇప్పటి కాంగ్రెస్ రేవంత్ సర్కార్ =జ అమలు ప్రక్రియను కావాలనే నిర్లక్ష్యం చేస్తూ కార్మిక,కర్షకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు..గతంలో రేవంత్ రెడ్డి ఆర్టీసి అంశంలో డిజిల్ పై జిఎస్టీ ఎత్తివేస్తేనే సంవత్సరానికి700 కోట్ల లాభం చేకూరుతుందని చెప్పి దాని అమలును అడ్డుకుని ఆర్టిస్టు కార్మికులతో,కుటుంబాలతో ఆడుకుంటూ ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.. రాష్ట్రంలో ఆర్.టిసి కార్మికులు,ప్రభుత్వ ఉద్యోగులు,రైతులు,మహిళలు, యువత ఇలా ఏ ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం పట్ల సంతోషంగా లేరన్నారు.. ఇవ్వాల్సిన బకాయిలు అడిగితే మీరు పీక్కుతిన్న నా దగ్గర ఒక్క రుపాయి లేదని అబద్ధాలు మాటలతో కాలం వెల్లదీస్తూ, హైదరాబాద్ లో లేని నగరం సృష్టించేందుకు వేలకోట్లు,మూసి ప్రక్షాళన పేరిట 1.50లక్షల కోట్లు వెచ్చిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు..కాంగ్రెస్ సర్కార్ లో రేవంత్ రెడ్డి తన సీటు కాపాడుకునేందుకు ఇప్పటికే 70సార్లు డిల్లీకి మూటాలు మోస్తూ తన సియం సీటును కాపాడుకుంటూ తను మోజుపడ్డ మిస్ యూనివర్స్ అందాల పోటీలు,తన మోజు తీర్చుకునేందుకు మెస్సీతో కలిసి ఆడే పుట్ బాల్ ఆటలకు 100ల కోట్లు వెచ్చిస్తున్నారే తప్ప కార్మికులు,కర్షకులు,రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని విమర్శించారు.. ఏదేమైనా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో సియం హోదాలో ఘోరంగా విఫలమైన సియం గా అఫఖ్యాతిని మూటగట్టుకున్నాడు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు..

## దిల్ సుఖ్ నగర్ డిపో వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్** : దిల్ సుఖ్ నగర్ డిపో ముందు ఉద్రిక్తత నెలకొంది. ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించేందుకు వచ్చిన ఆర్టీసి కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. డిపో ముందే చేస్తామని కార్మికులు. రోడ్ పక్కకు చేసుకోవాలని పోలీసులు పట్టు పట్టారు. దాంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె పై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

- డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- ఆత్మహత్యలు వద్దు.. పోరాడి సాధించుకుందాం
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- కార్మికుల సమ్మెకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో




**హనుమకొండ** : ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని,సమ్మె పై మొండి వైఖరి వీడాలని,ఈ విషయంలో సమ్మెపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు హనుమకొండలోని కాళోజి సెంటర్ లో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన రెండు వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. కార్మికుల ఐక్య పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యం అని, సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రైవేటు డ్రైవర్ల ప్రయోగం ప్రజల ప్రాణాలతో చెలగాటమేనని, సమ్మెను అణచివేసేందుకు ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్న ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని అన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగ భద్రత, వేతన సవరణ, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ చేశారు గత ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, అదేవిధంగా ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రెషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆర్టీసి కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు

పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్ ఎ స్టాలిన్, పుట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, ఎదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, వేల్పుల సారంగపాణి, గుంటి రాజేందర్, అలువాల రాజు, పొనుగోటి రామ్ గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మామునూరి దామోదర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీ ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ కార్యక్రమంలో సినీనటి లయ సందడి

**హైదరాబాద్** : పంజాగుట్ట టూరిజం ప్లాజా లో నిర్వహించిన జూబ్లీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ . "జూబ్లీ ఫోరెమా 7" కార్యక్రమం సినీనటి లయ హాజరుతో మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. సంస్థ వ్యవస్థాపకులు కీర్తిశేషులు జయకృష్ణ గారి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయ, మొదటి మరియు రెండవ సంవత్సరం డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అంతేకాకుండా, ఆమె స్వయంగా ర్యాంప్ వాక్ చేసి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా లయ మాట్లాడుతూ, "మనిషి మాట్లాడకముందే అతని డ్రెస్సింగ్ స్టైల్ అతని వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది. ప్రతి డ్రెస్ ఒక ఎమోషన్ను మోస్తుంది. అలాంటి సృజనాత్మకతతో ముందుకు వస్తున్న విద్యార్థులు నిజంగా అదృష్టవంతులు" అని అన్నారు.కార్యక్రమంలో జూబ్లీ విద్యార్థులు రూపొందించిన వినూత్న డిజైన్లతో ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ప్రముఖ మోడల్స్ ఆ డిజైన్లను ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

అదేవిధంగా, విజయవాడలో జూబ్లీ ఇన్స్టిట్యూట్ కొత్త బ్రాంచ్ను లయ మరియు వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మేఘన అధ్యక్షత వహించగా, విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మొత్తం కార్యక్రమం వినూత్నంగా, ఆదర్శప్రాయంగా సాగి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

## రైతులను మరోసారి మోసగించకండి: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట:** కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు ల పై చిన్న చూపు తగదు

గురువారం కురిసిన అకాల వర్షాల కు నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి. జిల్లా కలెక్టర్, జిల్లా నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. గురువారం వడగండ్ల వర్షాల కు పంట నష్టం పై ప్రభుత్వం కు నివేదిక పంపాలని అధికారులకు ఆదేశించిన హరీష్ రావు. రైతు బందు ఇవ్వక,పంట నష్టం పరిహారం ఇవ్వక అన్నదాత లను ఆగం చేస్తున్న ప్రభుత్వం గతం లో ముగ్గురు మంత్రులు వచ్చి దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన నేటి వరకు ఒక్క రూపాయి పరిహారం అందించలేదు, ఐదు విడుతల్లో పంట నష్ట పరిహారం ఇవ్వకుండా రైతు లకు తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.బడ్జెట్ లో పెట్టి పంట బీమా ఇవ్వకుండా రైతు లను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది.ఇప్పటికి వడగండ్ల వానలతో ఐదు సార్లు,ఒక సారి తుఫాన్ తో పంట నష్టం జరిగింది ఆరు విడుతల్లో పంట నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూడటం పై మండిపడ్డ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.రైతులు అధైర్య పడొద్దు..మీకు అండగా నేను ఉన్న గురువారం కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన లతో జరిగిన పంట నష్టం పై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. అన్నదాతలు ఆందోళన చెందొద్దు అధైర్య పడొద్దని రైతులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్, జిల్లా మరియు నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సిద్దిపేట అర్బన్ మండలం లో ఎక్కువ నష్టం జరిగిందని తన ద్రుష్టి కి వచ్చిందని, సిద్దిపేట నియోజకవర్గం ఎక్కడెక్కడ పంట నష్టం జరిగిందో అయ గ్రామాల్లో క్షేత్ర స్థాయి లో నష్ట పోయిన



పంటను పరిశీలించి ప్రభుతత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేల పాలయిందని రైతు లు ఆందోళన లో ఉన్నారని రైతు లను అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## మదన్ లాల్ స్మారకార్థం చలివేంద్రం ప్రారంభం

- ప్రజాసేవే లక్ష్యంగా బిఆర్ఎస్ నాయకుల ముందడుగు



**సికె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 24 2026:** మండలంలో పెరుగుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. మదన్ లాల్ స్మారకార్థంగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసి, ప్రజలకు ఎప్పటికప్పుడు శుభ్రమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు.

ప్రధాన రాకపోకల కేంద్రంగా ఉండే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా రోజూ ప్రయాణించే వాహనదారులు, కూలీలు, కార్మికులు, అలాగే స్థానిక ప్రజలు చల్లని తాగునీటిని సులభంగా వినియోగించుకునే అవకాశం లభించనుంది. ముఖ్యంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ఈ కాలంలో ఇటువంటి సదుపాయం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వేసవి కాలంలో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని నాయకులు పునరుద్ఘాటించారు.

## "జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం"

- "గ్రామ స్థాయి ప్రజాస్వామ్యం -- శక్తివంతమైన భారతానికి పునాది"
- డా. పీటర్ నాయక్ లకావత్, గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్-- ఐ ఎన్ హెచ్ ఆర్ ఎఫ్



**సికె న్యూస్ ప్రతినిధి :** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా, గ్రామీణాభివృద్ధి మరియు స్థానిక స్వపరిపాలన యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ మా సందేశాన్ని తెలియజేస్తున్నాము. దేశవ్యాప్తంగా గ్రామాలను శక్తివంతం చేయడం మరియు గ్రామ స్థాయి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై మన కట్టుబాటును పునరుద్ఘాటించుకునే రోజు ఇది.

1993లో అమలులోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం పంచాయతీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధ హోదా కల్పించి, చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. ఈ సంస్కరణ ద్వారా స్థానిక సంస్థలకు అధికారం లభించడంతో, గ్రామస్థాయి ప్రజలు తమ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలలో చురుకుగా పాల్గొనే అవకాశం పొందారు.

గ్రామ పంచాయతీ, మండల/బ్లాక్ పరిషత్, జిల్లా పరిషత్ అనే మూడు స్థాయిల వ్యవస్థ గ్రామీణాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తోంది. తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి ముఖ్య సేవలను ప్రజలకు చేరవేయడంలో ఈ సంస్థలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి.

పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళలు మరియు వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం గొప్ప విజయంగా నిలిచింది. ఇది సమానత్వాన్ని పెంపొందించి, నిజమైన ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తుంది.

అయితే, అవగాహన లోపం, తగిన నిధుల కొరత, రాజకీయ జోక్యం వంటి సవాళ్లు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించి, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన మరియు సమర్థవంతమైన పాలనను గ్రామ స్థాయిలో అమలు చేయడం అత్యవసరం.ఈ ముఖ్యమైన రోజున, ప్రతి పౌరుడు గ్రామ సభల్లో చురుకుగా పాల్గొని, తమ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మనం కోరుకుంటున్నాము."గ్రామ అభివృద్ధే దేశ అభివృద్ధికి మార్గం".

## వనపర్తి భరోసా కేంద్రానికి లీగల్ అడ్వైజర్‌గా సత్యశ్రీ నియామకం




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి:**వనపర్తి జిల్లా భరోసా కేంద్రానికి లీగల్ అడ్వైజర్‌గా నూతనంగా నియమితులైన సత్యశ్రీ, శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీసీఆర్బీ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. డీఎస్పీ సత్యశ్రీకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, భరోసా కేంద్రం ద్వారా మహిళలు, పిల్లలు మరియు ఇతర బాధిత వర్గాలకు వేగవంతమైన న్యాయం, మార్గదర్శకం అందించడంలో కృషి చేయాలని సూచించారు. పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందించడంలో నిబద్ధతతో ఉండాలని అన్నారు. ఈ ప్రక్రియలో పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# ఆడపిల్లల ఆరోగ్యం కోసం టీకా

**ఏన్కూరు పీహెచ్‌సీలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం**

**సికె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 24 2026:** ఏన్కూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హ్యూం) టీకా కార్యక్రమాన్ని వైద్య అధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ, డాక్టర్ ఎం. నాగమణి సమక్షంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టీకా ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ముఖ్యంగా బాలికలు మరియు మహిళలు తప్పనిసరిగా ఈ టీకా తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ టీకా ద్వారా సర్వైకల్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

వైద్యుల సూచనల ప్రకారం 9 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఈ టీకా తీసుకోవచ్చుని. ముఖ్యంగా చిన్న వయస్సులోనే టీకా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చుని. ప్రభుత్వం 14 సంవత్సరాల లోపు బాలికలకు ఈ టీకాను ఉచితంగా అందిస్తోందని తెలిపారు.

ఇదే సమయంలో భద్రుతండా తిమ్మారావుపేట ప్రాంతంలో టీకాపై అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తోందని. అక్కడి ప్రజలు టీకా వేయించుకోవడానికి ముందుకు రాకపోవడంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ టీకా ఖర్చు సుమారు రూ.4000 వరకు ఉండగా, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నప్పటికీ స్పందన తగ్గడం గమనార్హం. అపోహలు, భయాలు ప్రజలను వెనక్కి నెడుతున్నాయని ఆరోగ్య సిబ్బంది చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ముందుకు వచ్చి ఆడపిల్లలు టీకా వేయించుకునేలా చొరవ చూపాలని వైద్యాధికారులు కోరారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ప్రజలు అపోహలను పక్కనపెట్టి తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ టీకాను వినియోగించుకోవాలని వైద్యులు పిలుపునిస్తున్నారు. ఉచితంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో



సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి --- ఇది ఆత్మహత్య కాదు, ప్రభుత్వ హత్య!



**చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి డిమాండ్.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణలో కార్మికుల ప్రాణాలు ఇలా చవకబారిపోయాయా? ఇందుకోసమేనా పోరాడి తెలంగాణ సాధించుకుంది..??

ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒక అమాయక ప్రాణం బలైంది. నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

80% కాలిన గాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతూ, తరువాత హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా, చివరకు ప్రాణాలు కోల్పోయాడు.... తక్షణమే శంకర్ గౌడ్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వెంటనే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని చింతకాని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొండా గోపి డిమాండ్ చేయడం జరిగింది.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు

**ఏప్రిల్ 24 సి కే న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భోర్గి భీమన్న గారు, నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు అనుముల తుకారం గారు మాట్లాడుతూ---

ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కోసం చేస్తున్న ఈ సమ్మె పూర్తిగా న్యాయసమ్మతమని తెలిపారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు.

కార్మికులకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ వంటి కీలక అంశాలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్టీసీ కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని



పేర్కొన్నారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించకపోతే, బహుజన సమాజ్ పార్టీ తరఫున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ కాశయ్య రాజు దినేష్ శరణప్ప సాయిలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం నియోజకవర్గానికి 22 ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు.



- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- కేంద్రాలు సత్వరమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24,**కొత్తగూడెం నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ఇది నియోజకవర్గ రైతాంగానికి ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరుపై అయన హర్షం వ్యక్తం చేస్తూ..గత ప్రభుత్వాల హయాంలో మండలానికి కేవలం ఒకటి, రెండు కేంద్రాలు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రత్యేక కృషితో ఈసారి ఏకంగా 22 కేంద్రాలను మంజూరు చేయించడం జరిగిందని, సుజాతనగర్ మండలానికి 4 కేంద్రాలు, చుంచుపల్లి మండలానికి 4 కేంద్రాలు, లక్ష్మీదేవిపల్లి మండలానికి 5 కేంద్రాలు, పాల్వంచ మండలానికి 9 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, పంటను సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లే అవసరం లేకుండా గ్రామాల సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధర నేరుగా వారి ఖాతాల్లోనే జమ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలు రావడం వల్ల ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, ఎక్కడా జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల మేలుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు, సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

## ఖమ్మం జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీని వెంటనే ప్రకటించాలి

- అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటే షన్ కార్డులు మంజూరు చేయాలి
- తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజేఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి. నాగ స్వామి



**సికె న్యూస్ ప్రతినిధి :**ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కమిటీని తక్షణమే ప్రకటించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. నాగ స్వామి ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటు పూర్తి కావడంతో పాటు తొలి సమావేశాలు కూడా నిర్వహించబడుతున్నాయని ఖమ్మం జిల్లాలో మాత్రం ఇప్పటికీ కమిటీ ప్రకటించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని కమిటీ ఆలస్యంతో జర్నలిస్టులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రిడిటేషన్ కమిటీని ప్రకటించి, కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఖమ్మం జిల్లాలో ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం తగదని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని జి. నాగ స్వామి స్పష్టం చేశారు.

## పెద్ద శివనూర్ లో ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన, హౌసింగ్ ఏఈ రియాజ్

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు



**ఏప్రిల్ 25 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ పెద్ద శివనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ రియాజ్.పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నం ఆంజనేయులు పెద్ద శివనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది హౌసింగ్ ఎయ్యి మాట్లాడుతూ నాణ్యమైన ఉష్కా వాడాలని లబ్ధిదారులకు సూచన ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు.

- ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించి ఆర్థిక స్వావలంబన సాధించాలి.
- జిల్లా కలెక్టర్ అంకిత్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24,**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన "నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్" ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్ తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.

శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు . కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు.

అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు.

వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు. శిక్షణ పొందిన యువత చిన్న స్థాయిలో యూనిట్లు ప్రారంభించి క్రమంగా వ్యాపారాలను విస్తరించుకోవచ్చని, దీనివల్ల ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని .

ప్రపంచ స్థాయిలో జపాన్, రష్యా వంటి దేశాలు వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తున్నాయని, అదే విధంగా మన దేశంలో కూడా నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.

ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు.

అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అభినందనలు




**సీకే న్యూస్, వనపర్తి జిల్లా** వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రాజు--2026 ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు విద్యార్థులను అభినందించారు.

ఆయన మాట్లాడుతూ, ఈ విజయాలు సాధించిన విద్యార్థులు, వారికి మార్గదర్శకత్వం అందించిన అధ్యాపక బృందం, అలాగే తల్లిదండ్రులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ. శ్రీధర్, వై. మధుసూదన్ గుప్త, డైరెక్టర్లు డా. బాబి జగదీశ్వర్, డా. బి. వరప్రసాద్ రావు, డా. బి. నాగేశ్వరరెడ్డి, డా. ఎల్. సత్యనారాయణరెడ్డి గార్లను ప్రత్యేకంగా ప్రశంసించారు.


విద్యార్థుల ప్రతిభ కళాశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయాల్లో తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారం కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, విజయ్, ఉంగ్లం తిరుమల్, ప్రేమనాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, వెంకట్ సాగర్, సూర్యవంశం గిరి, హేమంత్ ముదిరాజ్, భాగ్యరాజు, ఇమ్రాన్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, మంద రాము, నందిమల్ల సుబ్బు, రామస్వామి, అస్లం, అలీమ్, వంశీ, ముదసార్, కుమ్మరి సత్యం, ముని కుమార్, శంకర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి మార్పిడి చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

బాధితుడు బర్రె సత్తయ్య .

**ఏప్రిల్ 24 (సీ కే న్యూస్) చేగుంట** :మాసాయిపేట మండలం పోతన్ పల్లి గ్రామానికి చెందిన బర్రె సత్తయ్య, తమ వ్యవసాయ భూమిని రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నటువంటి బర్రె బాబు ,తమ పేరుమీద ఉన్న భూమిని తొలగించి, రెవెన్యూ రికార్డులో వారి పెరు మీద నమోదు చేయించుకొని, తమను మోసం చేసినరూ విషయం తెలుసుకొన, సత్తయ్య రెవెన్యూ శాఖ ఉద్యోగిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితుడు పోతన్ పల్లి గ్రామానికి చెందిన బర్రె సత్తయ్య అధికారులను వేడుకుంటున్నాడు. తమ గ్రామంలోని సర్వే నెంబర్ 203 లో తమ తండ్రి బర్రె పెంట బర్రె పెద్ద పోచయ్య దగ్గర కొనుగోలు చేశారని, ఇప్పటికీ ఈ భూమిలో తామే కాస్తు జేస్తూ జీవిస్తున్నామన్నారు. ఇట్టి భూమిని రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న బర్రె బాబు మా అమాయకత్వాన్ని, ఆర్థిక పరిస్థితిని ఆసరా చేసుకొని అధికారూలనూ తప్పుదోవ పట్టించి మాకు సంబంధించిన భూమిని అక్రమంగా తన పేరున రికార్డుకు ఎక్కించుకున్నాడని, తాము ప్రశ్నిస్తే నంబర్లు తారుమారు అయ్యాయని బుకాయిస్తున్నాడన్నారు. తమ భూమి తమకు చేసిస్తానంటూ కాలం గడుపుతున్నారన్నారు అన్నారు, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి మమ్మల్ని మోసం చేసిన బర్రె బాబుపై తగు చర్యలు తీసూకొని మాకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.



# గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లను అందజేత,



- పిల్లలు బలంగా ఉండాలంటే
- గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలి,
- ఆవుల రాజిరెడ్డి

**ఏప్రిల్ 24 (సీ కే న్యూస్) చేగుంట:** మాసాయిపేట మండలం ఉన్న , కొప్పులపల్లి, అచ్చంపేట్, హకీంపేట్, బొమ్మారం, పోతన్ పల్లి, నాగ్సన్ పల్లి, చెట్ల తిమ్మాయిపల్లి, నడిమి తండా గ్రామాల గర్భిణీ స్త్రీలకు 100 మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్, రాజన్న ఫౌండేషన్ ఛైర్మన్ ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమని, గర్భధారణ సమయంలో, సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి ఆరోగ్యాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని అన్నారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, అవసరమైన వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డీ, స్థానిక సర్పంచ్ కృష్ణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, మాజీ ప్రజ ప్రతినిధులు, సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పొలంపల్లిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**ఏప్రిల్ 24 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో, జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు, సెక్రటరీ ప్రశాంత్ మాట్లాడుతూ, పల్లె ప్రగతి దేశానికి ప్రగతి, ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీ ఒక ప్రత్యేక స్థానం గ్రామపంచాయతీ సక్రమ నిర్వహణ దేశానికి ప్రగతి అభివృద్ధికి సూచనగ పోలంపల్లి గ్రామనీ ఆదర్శ గ్రామంలో తీర్చి దిద్దుకునే బాధ్యత ప్రజలందరూ పాల్గొన్నారు ఉన్నది, జిపి డిపి నిధులు నుంచి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు సద్వినియోగం చేసుకోవచ్చని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజలక్ష్మి స్వామి, ఉప సర్పంచ్ సత్య గౌడ్ గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్, వార్డు మెంబర్స్ మౌనిక, కమలమ్మ చంద్రశేఖర్ గౌడ్, అంగన్ వాడి టీచర్ మమత,ఆశ వర్కర్ లక్ష్మి, మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, వివిధ పార్టీల నాయకులు టప్ప చందర్, టప్ప భాస్కర్, డి, సురేష్, బి,మల్లేష్, పి, వెంకటేష్, కిషన్, స్వామి, ఎల్లయ్య, స్వామి, ప్రశాంత్, యాదయ్య, మల్లయ్య, మహిళలలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,



## వడ్డీ వ్యాపారులపై కొరడా జలుపించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో 45 బృందాలచే 15 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక దాడులు.

అధిక వడ్డీలతో రైతులు ప్రజల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవు

వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, భూములు రాయించుకొని వడ్డీలకిస్తున్న వడ్డీ వ్యాపారాలు.

16 మండలాలలో దాడులు 7 పోలీస్ స్టేషన్లో పరిధిలో 15 కేసులు నమోదు.

ఆకస్మిక దాడులతో వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, చెక్కులు, పాస్ బుక్కులు, బాండ్ పేపర్స్, సేల్ డేట్స్ స్వాధీనం.

రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడుస్తున్న వడ్డీ వ్యాపారులపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కొరడా జలుపించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లాలో ఏకకాలంలో 16 మండలాలలో 45 బృందాలచే దాదాపు వందమంది వడ్డీ వ్యాపారులపై ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 7 మండలాలలో దాదాపు 15 కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, వ్యవసాయ భూములు తమ పేర్లపై రాయించుకొని వడ్డీ నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారుల పై దాడులు. దాడులలో వడ్డీ వ్యాపారాల వద్ద నుండి ప్రామిసరీ నోట్లో బాండ్లు చెక్కుబుక్కులు ఖాళీ పేపర్స్ స్టాంప్ పేపర్స్ సేల్ డేట్స్ లాంటివి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ అక్రమార్కుల ఆటలు కట్టడం చేయడం జరుగుతుంది అని, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.

పోలీస్ స్టేషన్లో వారిగా నమోదైన కేసులు మరియు నిందితుల వివరాలు

ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు

1. నాయిని సుదర్శన్, ఖుర్షీద్ నగర్.

తలమడుగు పోలీస్ స్టేషన్ లో 2 కేసు

2. కటకం రాజు, దేవాపూర్.
3. శ్రీనివాస్, దేవాపూర్.

మావల పోలీస్ స్టేషన్లో కేసు 2 కేసులు.

4. కుంటి లింగన్న, 170 కాలనీ.
5. దుర్గారెడ్డి, మావల.

నేరడిగొండ పోలీస్ స్టేషన్లో 3 కేసులు.

6. గంగారెడ్డి, తేజపూర్.
7. శ్రీనివాస్, నేరడిగొండ.
8. జుంబేరాత్ రాహుల్, నేరడిగొండ.

తాంసి పోలీస్ స్టేషన్లో 2 కేసులు

9. ఉప్లంచి నగేష్, కప్పర్ల
10. ఉప్లంచి గంభీర్, కప్పర్ల

ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో 4 కేసులు

11. గొతి సుందర్ సింగ్
12. గిట్టే మారుతి
13. కడమ్ సుదర్శన్
14. కడమ్ సాయి కృష్ణ సిద్ధాంత్

గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు

15. దహాలే పవన్, మన్నూరు గ్రామం.

మొత్తం 15 కేసులు నమోదయాయని వివరాలను వెల్లడించారు.

ప్రజల అవసరాలను లబ్ధి చేసుకుంటూ వడ్డీ పేరుతో నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికట్టేలా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఈరోజు ఇలాంటి ఆకస్మిక తనిఖీలను చేపట్టడం జరిగిందని, అధిక వడ్డీలకు ఇచ్చే వడ్డీ వ్యాపారులు ప్రజలను మోసం చేయడం మానివేయాలని సూచించారు

## ఆర్టీసీ కార్మికులు ఆత్మబలిదానం చేసుకోవద్దు.

- లింగరాజుపల్లి మాజీ సర్పంచి బొడ్డు పెళ్లి ఉమా కృష్ణ.



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మీడియాతో లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ బొడ్డు పెళ్లి ఉమా కృష్ణ మాట్లాడుతూ.

తెలంగాణ వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు తీవ్రమైన ఆందోళనతో, ఉద్వేగానికి లోనై ఆత్మహత్య ప్రయత్నాలకు వెళ్ళడం అత్యంత బాధాకరమని .

తెలంగాణ అమరులు తమ పోరాటాలతో సాధించిన తెలంగాణ, తిరిగి సమస్యలతో ఆత్మబలిదానాల కోసం కాదు.

కార్మిక సోదరులారా, తెలంగాణ బిడ్డలైన మీలో ఎవరు ఇటువంటి దుఃఖానికి గురైనా, తెలంగాణ సమాజం మొత్తం కలతతో బాధపడుతుంది.

దయచేసి ఎవ్వరూ ఇటువంటి చర్యలకు పాల్పడవద్ద

మీరు ధైర్యంగా పోరాడండి.

ఆత్మ బలిదానం చేసుకున్న నర్సంపేట సోదరుడు శంకర్ గౌడ్ గారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మా సంపూర్ణ మద్దతు ఆర్టీసీ కార్మికులకు తెలియజేస్తున్నాం

జై తెలంగాణ

బొడ్డుపల్లి ఉమా కృష్ణ మాజీ సర్పంచ్ లింగరాజు పల్లి వలిగొండ మండలం భువనగిరి నియోజకవర్గం 94